ntnews.com
నమస్తే తెలంగాణ
సోమవారం 27 నవంబర్ 2023


# అభివృద్ధి చేసుకున్న తెలంగాణను కాపాడుకుందాం

- బీఆర్ఎస్‌కు 70-80 సీట్లు పక్కా
- 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నది కేసీఆరే
- మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి


స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, నిజామాబాద్ జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

సదాశివనగర్, నవంబర్ 26 : అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణను సీఎం కేసీఆర్ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపారని మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, నిజామాబాద్ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు అన్నారు. రైతులకు ఇబ్బంది కాకుండా వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచితంగా నాణ్యమైన కరెంటును అందిస్తున్నది కేవలం తెలంగాణలోనే అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 నుంచి 80 స్థానాల్లో గెలవడం ఖామని ధీమా వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, ఆసరా తదితర పథకాలపైనే చర్చ జరుగుతున్నదని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకుండ రాష్ట్రంపై చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు. బీజేపీ సర్కారు వంటగ్యాస్ ధరను రూ.1200లకు అమాంతం పెంచిందని, రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రూ. 400లకే గ్యాస్ అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, తెలంగాణలో మాత్రం ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చెందిన తెలంగాణను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీఆర్ఎస్‌కే ఓటేసి మరోసారి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, విండో చైర్మన్ కమలాకర్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ భూంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్‌చారి, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, ఎంపీటీసీ బీరయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిలు, సంతోష్‌రెడ్డి, రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



**పెద్ద కొడప్‌గల్** మండలం పెద్ద దేవీసింగ్ తండా, బూర్గుపల్లి గ్రామలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
-పెద్ద కొడప్‌గల్, నవంబర్ 26

## ఘనంగా సిద్దేశ్వర జాతర

తాడ్వాయి, నవంబర్ 26 : మండలంలోని బ్రాహ్మజివాడి శివారులో ఉన్న సిద్దేశ్వరస్వామి ఆలయ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు కొనసాగాయి. జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఉత్సవాల నిర్వహణకు దేవాయిపల్లి గ్రామానికి శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ఆర్థికసాయం చేశారని గ్రామస్తులు తెలిపారు.

# అభివృద్ధినే గెలిపిద్దాం

- కారు గుర్తుకే ఓటు వేయాలంటూ.. జాజాల సురేందర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న నాయకులు, కార్యకర్తలు


గాంధారిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


హాజీపూర్ గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని నమూనా ఈవీఎం ద్వారా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


తాడ్వాయి మండలం కృష్ణాజివాడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బ్రాహ్మణపల్లి గ్రామంలో..

ఎల్లారెడ్డి రూరల్/తాడ్వాయి/గాంధారి, నవంబర్ 26: ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీనే మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాలని నాయకులు, కార్యకర్తలు కోరారు. పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్న కేసీఆర్‌నే మూడోసారి కూడా ముఖ్యమంత్రిని చేసుకుందామని ఓటర్లను కోరారు. ఎల్లారెడ్డి పట్టణంలో పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. అంగడికి వచ్చిన ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. ప్రచారంలో నాయకులు నునుగొండ శ్రీనివాస్, ప్యాలాల రాములు, తిరుపతి, రఘువీర్‌గౌడ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలం కృష్ణాజివాడి, బ్రాహ్మణపల్లి, దేమికలాన్, బ్రాహ్మజివాడి, సంగోజివాడి, కరడ్‌పల్లి, నందివాడ, గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం కొనసాగింది. బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ నర్సింహులు, నాయకులు రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజయ్య, హైమద్, లక్ష్మారెడ్డి, మంగారెడ్డి, రాజేశ్వర్, వెంకట్‌రాంరెడ్డి, నర్సారెడి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధారి మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. కారుగుర్తుకే ఓటు వేసి జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు. గాంధారిలో సర్పంచ్ మమ్మాయి సంజీవ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో నాయకులు, క్యాకర్తలు, పవన్ యూత్ సభ్యులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డిరాజు, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముస్తఫా, మమ్మాయి భాస్కర్, యూత్ సభ్యులు దయానంద్, కాశీరాం, రమేశ్, సత్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.